


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

## ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు...

# తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులది

**జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కర్, రఘునందన్ రావు**



- అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందిన చూడాలి.
- అక్రమ ఎర్ర రాయి మైనింగ్ నిలిపివేయాలి.
- ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారం పని చేయాలి.






సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి బీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు అన్నారు. జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కో చైర్మన్ రఘునందన్ రావు, కన్వీనర్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సంగారెడ్డి ,జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ , కె.మాణిక్యరావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు అభివృద్ధి కార్యక్రమాలకు పురోగతిపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు తో అధికారుల బాధ్యత గా, సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్రంలోనే ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. బిహెచ్ఎల్ లింగంపల్లి నుండి జహీరాబాద్ వరకు సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వరకు జాతీయ రహదారి అనుకొని జిల్లా విస్తరించి ఉండటంతో భవిష్యత్తులో జిల్లా పారిశ్రామిక పరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు.జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిమ్జ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఎంపిక చేసి నందున జహీరాబాద్ నారాయణఖేడ్ ప్రాంతాలు భవిష్యత్తులో పారిశ్రామిక పరంగా మరింత అభివృద్ధి చెంది అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకం కొన్ని చోట్ల సహకార సంఘాల సీఈఓ నిర్లక్ష్యం మూలంగా అర్హులైన రైతులకు రుణమాఫీ అందలేకుండా పోయిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని చైర్మన్, కో చైర్మన్ లు ఆదేశించారు. జహీరాబాద్ ప్రాంతంలో ఎర్రరాయి ఎలాంటి మైనింగ్ లేకుండా టన్నులకొద్దీ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఎమ్మెల్యే మాణిక్యరావు దిశ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే అనుమతులు లేకుండా లాటరైట్ (ఎర్ర రాయి) తవ్వకాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు కలెక్టర్ కి సూచించారు. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాలను అధికారులు అన్వేషించాలని ఎంపి సురేష్ షట్కర్ అధికారులకు సూచించారు అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ప్రజల కనీసం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎంపీ సురేష్ శెట్కర్ ఆదేశించారు.కో-ఆపరేటివ్ సొసైటీసు బ్యాంకర్స్ 2 లక్షల లోపు లిస్టు వివరాలు అందించాలన్నారు రైతుల రుణమాఫీ కోసం ప్రభుత్వం దగ్గర 13 వేల కోట్లు సిద్ధం ఉన్నాయన్నారు

వివరాలు 2లో

# వినాయక మండపనిర్వాహకులకు కృతజ్ఞతలు

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ బీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంతోపాటు జిల్లాలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ఎలాంటి చోటు చేసుకోకుండా 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జోత్సవాలను విజయవంతం గా పూర్తి చేసిన సందర్భంగా వినాయక మండపాల నిర్వహకులతో పాటు జిల్లా అధికార యంత్రాంగానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు గురువారం తెలిపారు ఈనెల 17న ప్రారంభమైన వినాయక నిమజ్జనం ఉత్సవాలు మెదక్ పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారని ఆయన అన్నారు మధ్యలో ఉత్సవాలను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు మండపాల నిర్వాహకుల సహకారంతో పోలీసులు ఇతర అధికారులు పకడ్బందీ ఏర్పాటు చేసి ఆనందోత్సవాల మధ్య నిమజ్జన ఉత్సవాలను కొనసాగించారని ఆయన కొనియాడారు బుధవారం రాత్రి వరకు కొనసాగిన నిమజ్జన ఉత్సవాలు మెదక్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని వినాయకుని ప్రతిరూపాలను నిర్వాహకుల నృత్యాలను కలిగించి మైమర్చి పోయారని ఆయన అన్నారు భవిష్యత్తులో సైతం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు

## చెడును విడనాడి మనిషి సన్మార్గంలో నడవాలి

- మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యం,
- ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు,



వివరాలు 8లో

## ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు...

# తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులది

మొదటి పేజీ తరువాయి

జహీరాబాద్ మండలం మల్చల్మ గ్రామంలో పాత పాఠశాల స్థానంలో కొత్త పాఠశాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలోని మైనింగ్ ఏరియాలను గుర్తించి , పోలీస్ రెవెన్యూ విఆర్వోలు బృందంగా ఏర్పడి అక్రమ మైనింగ్ లను అరికట్టాలన్నారు.జిల్లాలోని అన్ని మండలాలలో ఎర్ర రాయి తవ్వకాలపై నిఘా ఉంచాలని అక్రమంగా మైనింగ్ కు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లకు మైనింగ్ అధికారులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు పబ్లిక్ టాయిలెట్లు వాటి వాటి స్థితిగతులు రిపోర్ట్ తయారుచేసి చేయాలన్నారు మార్కెట్ల వద్ద పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో టాయిలెట్స్ కి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ చేనేత ను ప్రోత్సహించడానికి పాఠశాలలకు సరఫరా చేసే దుప్పట్లు యూనిఫాంల క్లాత్ ను చేనేత సహకార సంఘాల ద్వారా సరఫరా చేసి చేనేత కార్మికులకు పని ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనులు కల్పించాలన్నారు. జాబ్ కార్డులు జారీలో అవకతవకలపై అధికారులు తనిఖీ లు నిర్వహించాలన్నారు. రోజువారి కూలీ 300 రూపాయలు వచ్చే విధంగా పని కల్పించాలన్నారు.సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులు వెంటనే నిధులు





విడుదల చేయాలని, ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలని కోరారు. సంగారెడ్డి స్టేడియంలో కేల్ ఇండియా పథకంలో భాగంగా అన్ని రకాల క్రీడలకు సంబంధించి కోచ్ లను వెంటనే నియమించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీ తొలగించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

అన్నారు.మున్సిపల్ కమిషనర్లు కొత్త ఇంటి అనుమతులు ఇచ్చేటప్పుడు ప్రతి ఇంట్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు, రోడ్ల వెంట స్తంభాల కింద చెట్లను నాటొద్దన్నారు రోడ్లకు ఇరువైపులా నిర్దిష్ట దూరంలో మొక్కలు నాటాలన్నారు.హెూమ్ సెట్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్ కొనసాగించాలన్నారు.

స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా అన్ని గ్రామాలలో డంపు యార్డులు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . స్వచ్ఛ భారత్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు మున్సిపాలిటి వారు బేసిల్ సంస్థ తో సాలిడ్ వేస్ట్, తడి చెత్త పొడి చెత్త తో డీజిల్ తయారు చేస్తున్నారని, బేసిల్ సంస్థ తో సంప్రదించి సంగారెడ్డి జిల్లాలో ప్రయోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ జాబిత రూపకల్పనపై సమీక్ష



బెజ్జంకి, సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో గురువారం మండలంలోని ఓటర్ జాబిత రూపకల్పనపై అయా రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ప్రవీన్ సమీక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఓటర్ జాబితా రూపనకు సహకరించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులను కోరారు. బీజేపీ, బీఆర్ఎస్,సీపీఐ(ఎం),సీపీఐ, బీఎస్పీ,డీఎస్పీ నాయకులు హజరయ్యారు.

## ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉంటే 21వ తేదీ లోపు తెలపాలి

మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో వార్డుల వారిగా ఓటరు జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ లోపు సంబంధిత అధికారులకు తెలియజేయాలని మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితా పై వివిధ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు.. అందులో ప్రజలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే ఈ నెల 21వ తేదీ లోపు సంబంధిత అధికారులకు తెలియజేయాలని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. ఎంపీ ఓ విటల్ రెడ్డి.. పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేట తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ డివిజన్ ఆర్డిఓ రమాదేవి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని తహసిల్దార్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డిఓ రమాదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు పలు రికార్డులు పరిశీలించారు.. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గ్రామాలలో ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలి అన్నారు.. అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అన్నారు.. ఈ సమావేశంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ శరణప్ప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో యువకుని ఆత్మహత్య

చేగుంట: మేజర్ న్యూస్ :: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో కలత చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చేగుంటలో జరిగింది. చేగుంట పోలీసుల కథనం ప్రకారం చేగుంట గ్రామానికి చెందిన కుర్ర వెంకటేష్ కూలి పని చేసుకుని జీవిస్తున్నారు. వెంకటేష్ తాగుడుకు, వ్యసనాలకు అలవాటు పడటంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో కుటుంబంలో కలహాలు పెరిగాయి. శు



క్రవారం ఉదయం భార్యాభర్తలు గొడవపడ్డారు. పిల్లలను పాఠశాలలో వదలి పెట్టడానికి భార్య వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వెంకటేష్ (28) ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి చెందాడు. పాఠశాల నుండి వచ్చిన భార్య వేలాడుతున్న భర్తను చూసి బోరున విలపించడం తో చుట్టుపక్కల వారు పోగయ్యారు. వెంకటేష్ అన్న లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టుమార్టంకు తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తన సొంత ఖర్చుతో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చిన నాయకుడు మక్సుద్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ చౌరస్తా నుండి నల్లంపల్లి గ్రామ చౌరస్తా వరకు ప్రధాన రహదారిపై అక్కడక్కడ గుంతలామయంగా మారి ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, పలువురు రోడ్డు పై ప్రమాదానికి గురవుతున్నారు, ఇది గమనించిన రాయికోడ్ కు చెందిన నాయకుడు మాక్సుద్ తన సొంత ఖర్చుతో మట్టి, మొరం వేసి గుంతలను పూడ్చి ప్రయాణికులకు కొంత ఉపశమనం కలిగించారు,మాక్సుద్ ను పలువురు ప్రజలు అభినందించారు.



## తాహసిల్దార్ సస్పెన్షన్

– ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



రేగోడు సూర్య-మేజర్ న్యూస్: రేగోడు మండల తాసిల్దార్ బాల లక్ష్మిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిసింది. రేగోడు తాసిల్దార్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డిఓ రమాదేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సమయంలో తాహసిల్దార్ బాల లక్ష్మి అందుబాటులో లేకపోవడంతో ఆమె ఆగ్రహించారు. అక్కడే ఉన్నా పలువురు రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఈ నివేదికను కలెక్టర్ కు అందజేయడంతో సస్పెన్షన్ చేసినట్లు సమాచారం.

# నూతన దిశ కమిటీ జిల్లా మీటింగ్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ :సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన నూతన దిశ కమిటీ మీటింగ్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ దిశా కమిటీ నూతనంగా ఎన్నికైన సభ్యులకు వారికి ముందుగా శు భాకాంక్షలు తెలియజేశారు మరియు కేంద్రం నుండి వచ్చే నిధులను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు అలాగే మన జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు కేంద్రం నుండి వచ్చిన నిధులను సక్రమంగా ఉపయోగించుకొని మన జిల్లాను అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో దిశ కమిటీ జిల్లా ఛైర్మెన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మరియు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి జిల్లా వివిధ శాఖ ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌ను, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫీస్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ కన్వెన్షన్ పరిసర ప్రాంతాలను , పోలీస్ కన్వెన్షన్ ఆవరణలో ఉన్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెల్ఫేర్ ఆఫీస్ తదితర ప్రాంతాలను సిపి అనురాధ గురువారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కన్వెన్షన్ సెంటర్ మరియు చుట్టూ పరిసర ప్రాంతాలను ఎప్పుడు ఆహ్లాదకరంగా పచ్చదనం పరిశుభ్రతతో ఉంచుకోవాలని అన్నారు. వెల్ఫేర్ ఆఫీసులో ఉన్న రికార్డ్స్ ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో పోలీసుల వెల్ఫేర్ గురించి సబ్సిడరీ క్యాంటీన్ ద్వారా నిత్యవసర సరుకులు మార్కెట్ కంటే చాలా తక్కువ రేటులో అందించడం జరుగుతుందన్నారు. పోలీస్ కన్వెన్షన్ హాల్ పోలీస్ పిల్లలకు సంబంధించిన ఫంక్షన్స్ ఏదైనా మెంటెనెన్స్ చార్జీ తీసుకొని ఫంక్షన్ చేసుకోవడానికి అనువుగా ఉన్నదని తెలిపారు. రాబోవు రోజులలో సిబ్బంది పోలీస్ అధికారుల సంక్షేమం గురించి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యానర్ లొల్లి తమ బ్యానర్లు తొలిగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో బ్యానర్ లొల్లి జరిగింది.మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పార్టీల, అందరి నాయకుల బ్యానర్లు తొలిగించకుండా కేవలం మా బ్యానర్లు తొలిగించడం ఏంటని మున్సిపల్ అధికారులపై బాలాజీ నగర్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. మున్సిపల్ పరిధిలో వినాయక చవితి సందర్బంగా అక్కడక్కడ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగింది. కాగా గురువారం రోజు ఉదయం కేవలం బాలాజీ నగర్ కాలనీలో శుభాకాంక్షలు తెలుపుతూ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన వినాయక చవితి శుభాకాంక్షలు బ్యానర్లను మాత్రమే మున్సిపల్ అధికారులు తొలిగించడం గమనార్హం.ఈ విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు అడుగుగా ఒకరి పై ఒకరు నెపం చెబుతున్నారు కానీ బ్యానర్లు ఎందుకు తొలిగించారు అనే విషయంపై సమాధానం ఇవ్వడం లేదని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేసారు.తీసిన బ్యానర్లు వెంటనే అమర్చకపోతే పెద్ద ఎత్తున ర్యాలీ చేయాల్సి వస్తుంది అని అధికారులను హెచ్చరించారు. వెంటనే స్పందించిన అధికారులు తీసిన బ్యానర్లు మళ్ళీ తిరిగి అమర్చుతామని తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ సురేష్ కుమార్**



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల తాహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం10:30 నుండి 2:30 వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రజావాణి,ని సద్వినియోగం చేసుకోవాలి తాహసిల్దార్ సురేష్ కుమార్,అన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలం పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు తమ యొక్క భూ సమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రాలతో తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో అందజేస్తే తమ భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు.

# ఉనికిని కాపాడుకోవడానికే నిరసనలు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తూ ,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారనీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం గురువారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రజల్లో ఎక్కడ ఉనికిని కొల్పోతామనే భయం తోనే కొందరు బి ఆర్ ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ అమాయకులైన రైతులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఈ నెల 18 న తహశీల్దార్ కార్యాలయ%శీ% ముందు జరిగిన నిరసనలో రైతుల ముసుగులో బి ఆర్ ఎస్ నాయకులే ఉన్నారని ఎద్దేవా చేశారు.రైతుల పేరిట రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రైతు రుణ మాఫీ విషయంలో ప్రభుత్వం రైతులకు స్పష్టమైన హామీ ఇస్తుందని అన్నారు.రుణ మాఫీ కానీ రైతుల కోసం రైతువేదికల్లో మండల వ్యవసాయ అధికారులను అందుబాటులో ఉంచి అనుమానాలు నివృత్తి చేస్తున్న ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు.అసత్య ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకుల మాటలు నమ్మరాదని రైతులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గజ్జెల సాయిలు,అలువాల మాజీ సర్పంచ్ కిష్టయ్య నాయకులు చెన్నై భూపాల్ గౌడ్, మద్దెల సుదర్శన్, వంజరి సురేష్, అల్లిబిల్లి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న సీఐ ఏ.గంగాధర్‌ను సన్మానించిన మైనార్టీ నాయకుల అబ్దుల్ బషీర్**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మిలాద్ ఉన్ నబి వేడుకలను పురస్కరించుకొని మైనార్టీ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ ఏ.గంగాధర్ ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యువజన నాయకుడు అబ్దుల్ బషీర్ సిఐ ఏ.గంగాధర్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై దశరథ్, మైనార్టీ సోదరులు,ఖలీల్, తాహెర్, జలీల్, ఖాసీం, షాబాజ్, రషీద్, సాదిక్, అఫ్రోజ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం

**మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:మహమ్మద్ ప్రవక్త బోధనలు సర్వ మానవాళికి అనుచరనీయమని బొల్లారం మున్సిపల్ యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి నిర్వహించిన శాంతి ర్యాలీ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖలీల్ , రబ్బాని , ఆరిఫ్ , షాబాజ్ , అస్లాం , అజామ్ , అఫ్రోజ్ , ఖాసీం , రఫీ , సద్దామ్ ,ఇంతియాజ్ , అఫు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవడం అభినందనీయం

## సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జనంతోపాటు మిలాద్ ఉన్ నబీ పండుగల నిర్వాహణకు సహకరించిన జిల్లా ప్రజలకు,ప్రజాప్రతినిధులకు వినాయక మండపాల నిర్వాహకులకు, ముస్లిం పెద్దలకు, తంజిమ్ కమిటీకి ప్రతీ ఒక్కరికి సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ అధికారులు సిబ్బంది గత పక్షం రోజుల నుండి పగలు రాత్రి అని తేడా లేకుండా నిర్విరామంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని ఆమె అభినందించారు.

పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 3038 గణేష్ విగ్రహాలు ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. ప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9 మరియు 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం సంతోషకరమన్నారు. భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం వలన ప్రజలందరూ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు . పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా / ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగిందన్నారు.ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు మరియు అభినందనలు

తెలిపారు.

# రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలి

**– రెడ్డి జేఏసీ రాష్ట్ర చైర్మన్ అప్పంగారి రామిరెడ్డి**



రామాయంపేట మేజర్ న్యూస్ : రెడ్డి కార్పొరేషన్ కు ప్రభుత్వం రూపాయలు ఐదు వేల కోట్లు కేటాయించాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర చైర్మన్ అప్పం గారి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు . వారు బుధవారం రామాయంపేటకు వచ్చిన సందర్భముగా విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం రెడ్డిల సంక్షేమ విషయమై. ఎంత మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. తమ పోరాట ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని , కానీ ఇంకా కార్పొరేషన్ చైర్మన్ ను నియమించలేదని వారు పేర్కొన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి. కుల సంఘం సమస్యల పరిష్కారం విషయమై సానుకూల ధోరణితో ఉందని వారు పేర్కొన్నారు . ఈడబ్ల్యూఎస్ విదేశీ విద్యా నిధి కింద పెండింగ్లో వున్న దరఖాస్తులకు నిధులు మంజూరు చేయాలని రాం రెడ్డి , రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న హైదరాబాదులోని శిల్ప కళా వేదికలో రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరవుతారని వారు తెలిపారు . సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు...

# ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి పండుగ ఉత్సవాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని మండల మైనార్టీ ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ఎదుల్లా హుస్సేన్, ఈద్గా నుండి మైబు సుబహాని దర్గా వరకు అల్లాహు అక్బర్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించి. పాత బస్టాండ్ లోని మైబు సుబహాని దర్గా వద్ద జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ పండుగ ను కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ గా పండుగ జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుండి పాల్గొన్న ముస్లిం సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మండల ప్రజలకు మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం సోదరులుబాబూమియా,షాదుల్, అబ్దుల్ పాషా, అజ్గర్,మహమ్మద్ గౌస్,ఫిరోజ్, ఇమ్రాన్,జాఫర్, సమీర్, సులేమాన్, రఫీల్, అబ్దుల్,ఫిరోజ్, సానావాజ్,అనీఫ్,తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ లో మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందించిన తహసిల్దార్ సురేష్ కుమార్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని (కె) వెంకటాపూర్ గ్రామంలో తహసిల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత సహి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతలో చెత్తాచెదారాన్ని తొలగించామన్నారు. మహిళలకు గ్యాస్ సబ్సిడీ కొరకై సబ్సిడీ పత్రాలను అందించామని. ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

# వెల్లివిరిసిన మత సామరస్యం

**మిలాద్ అన్-నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భారీ ర్యాలీ**
**ర్యాలీ సందర్భంగా జ్యూస్,నీళ్ళ బాటిల్స్ పంపిణీ చేసిన బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణా రెడ్డి**
**ముఖ్య అతిథిగా హాజరైన సీఐ ఏ.గంగాధర్**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారంలో మత సామరస్యం వెల్లివిరిసింది. మిలాద్ అన్-నబి పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు జ్యూస్,మంచినీళ్ళ బాటిల్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బొల్లారం సీఐ ఏ.గంగాధర్ వాటర్ బాటల్, జ్యూస్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బొల్లారం బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ అంటే ఏదో ఒక మతానికి సంబందించిన పార్టీ కాదు,అన్ని కులాలు, అన్ని మతాలను కలుపుకొనిపోయే పార్టీ అన్నారు.కులాలు ఏదైనా మతాలు ఏవైనా భారత దేశంలో జీవించే ప్రతియొక్కరికి అండగా ఉంటూ నేను వాళ్లకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని వాళ్లకు కుటుంబ సభ్యుడిగా ఉంటానని తెలిపారు. గురువారం రోజు జరిగిన మీలాద్ అన్-నబి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు అందరికి వాటర్ బాటల్, జ్యూస్ పంపిణి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ.మేఘన రెడ్డి,సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి.స్రవంతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహిత్, పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున ముస్లిం సోదరులు ఉన్నారు.

# విజయవంతమైన వైద్య శిబిరం



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : స్థానిక పెద్ద శంకరంపేట మండల భవిత కేంద్రంలో గురువారం ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ ప్రసన్నలక్ష్మి ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ చేశారు, పిల్లలకు ప్రతిరోజు ఇంటి వద్ద వ్యాయామం చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఇ.ఆర్.టి లు రవికిరణ్, రాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# పరామర్శ



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగలగిద్ద గ్రామ కాంగ్రెస్ నాయకులు మనూరు మండల పిఏసిఎస్ చేర్మెన్ శ్రీకాంత్ కి బైక్ యాక్సిడెంట్ జరిగిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారికి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యంగా ఉ%శీ%డాలని చెప్పిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట విట్టల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్ సంజీవ్ పాటిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు బి.రాజు పవన్ కాంతరెడ్డి నర్సింలు అశోక్ ఇసాక్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ వీడ్కోలు సమావేశం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం మయూరి నగర్ లో గల శ్రీమతి వి.గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పదవీ విరమణ, బదిలి పై వేళ్ళిన సిబ్బందికి ఆత్మీయ సన్మానం కార్యక్రమం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రొటం చైర్మన్ వి.భూపాల్ రెడ్డి గారు హజరయ్యారు.వారు మాట్లాడుతు ఉద్యోగి అనప్పుడు నియామకం, బదిలి,పదవి విరమణ సహజమని అన్నారు. అంకిత భావంతో పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రామచంద్రపురం లోని ప్రతి పేద కుటుంబానికి చెందిన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాల మంజూరు చేయించి సొంత నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. ప్రైవేట్ కళాశాల లకు ధీటుగా గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ కళాశాల విద్య ను బోధించడం జరుగుతుంది అన్నారు .కళాశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తారని స్పష్టం చేశారు .అనంతరం బదిలి పై వేళ్ళిన ,వచ్చిన ప్రిన్సిపల్ ఉమామహేశ్వర,నూతన ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు జగదీష్,నరేందర్ రెడ్డి,సతీష్ కుమార్,దత్తు రామనాథం,రాజ్ కుమార్,మురళీధర్ రెడ్డి,శ్రీనివాసులు,లీలావతి,ప్రసున దేవి,ప్రవీణ్ కుమార్,ఆనంద్ కుమార్, బోధనేతర సిబ్బంది ఆరిఫ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్,మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్,మయూరి కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి,బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రామకృష్ణ,కుమార్,వెంకట్ రెడ్డి,వడ్డెర సంఘం నాయకులు డాక్టర్ లింగయ్య, బి.అర్.ఎస్.వి కోఆర్డినేటర్ చిన్న, దిలీప్ సింగ్ ,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది , విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# రేబర్తిలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ వద్ద టీం బ్యాంకు ప్రదర్శించి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పొడి చెత్తను వేరు చేసే పద్ధతుల పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం పల్లె దావకాన అంగన్వాడి సెంటర్లు గ్రామంలోని పలు వీధులలో పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పట్టణంలోని9వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో విద్యనభ్యసిస్తూన చిన్నారి లౌక్యకు అంగన్వాడి ఉపాధ్యాయుని సరళ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు చిన్నారి తమ అమ్మమ్మ ఇంటి వద్ద ఉండి విద్య నభ్యసిస్తున్నందుకు చిన్నారికి జన్మదిన వేడుక నిర్వహించాలని తలచి ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు



# టీబి, క్షయ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



మద్దూరు/మేజర్ న్యూస్ : టీబి క్షయ వ్యాధులపై వ్యాధిగ్రస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని టీబి అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని రేబర్తి హెల్త్ సబ్ సెంటర్ ను సందర్శించి వైద్యాధికారి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్షయ టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నివారణ పై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో టీబీ ఛాంపియన్ గుర్తించి ప్రభుత్వం అందించే మందులను అందించాలన్నారు. గ్రామాల్లో క్షయ టిబి వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా వైద్యులు, వైద్య సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ సన్, హెచ్ ఈ ఓ భువనేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఏఎన్ఎం మల్లోత్రి, ఆశ కార్యకర్తలు కనక లక్ష్మీ కవిత యశోద తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్‌లో వివిధ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల మండల అధ్యక్ష కార్యదర్శులతో గురువారం ఎంపీడీవో రామ్మోహన్ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామ్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలపై పబ్లిష్ చేసిన ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులపై వివిధ పార్టీల మండల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 21వ తేదీ వరకు ఓటర్ నుండి తీసుకున్న దరఖాస్తులను సరి చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క ఓటర్ లిస్ట్ సరిచూసుకొని ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీర రాజు, పర్యవేక్షకులు శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు, సిపిఐ మండల అధ్యక్షులు జంగిలి యాదగిరి, నాయకులు రామడుగు బాలరాజు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఏమైన సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టరేట్ కార్యాలయాలకు వెళ్లకుండా.. ఇక నుండి ప్రతి సోమవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు పెట్టుకోని, తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ మల్లయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.



# చెత్త సేకరణ పై అవగాహన

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఇంట్లో వెలువడే చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని 5 వ వార్డులో కమిషనర్ అశ్రిత్ కుమార్ వార్డు కౌన్సిలర్ వినోద్ గౌడ్ ఇంటింటికీ వెళ్ళి గురువారం రోజున అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్తూ మన ఇంట్లో వెలువడే చెత్తను ప్రతి మంగళవారం మరియు శుక్రవారం పొడి చెత్త మిగిలిన వారాలలో తడి చెత్తగా వేరు చేసి కేవలం మున్సిపల్ వారి చెత్త వాహనానికి మాత్రమే ఇవ్వాలని సూచించారు. తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయారీ జరుగుతుందని ఇప్పటికే పట్టణంలో స్వచ్ఛ బడి,6 వార్డు, మందపల్లి,లింగారెడ్డి పల్లి, బుస్సాపూర్ లలో ఉన్నటువంటి కంపోస్టు యార్డ్ లలో సేంద్రియ ఎరువు తయారీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, ఐ టి సి వారు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌పిజి గ్యాస్ సబ్సిడీ బాండ్స్ పంపిణీ

కొల్చారం మేజర్ న్యూస్.బీ . మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో ఎల్ పి జి గ్యాస్ సబ్సిడీ బాండ్స్ పంపిణీ చేశారు.సెప్టెంబర్ 19 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీకి సంబంధించిన 500 రూపాయల సబ్సిడీ బాండ్స్ లబ్ధిదారులకు అప్పాజీపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి పనింద్ర కృష్ణ తెలిపారు. అప్పాజీపల్లి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా %ఋా+% గ్యాస్ సిలెండర్ యొక్క రూ 500/- సబ్సిడీ బాండ్ పేపర్లను గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఉదయం 11.00 లో నుండి ఎంపిక చేయబడి సబ్సిడీ వచ్చిన లబ్ధి దారులకు అందజేయడం జరుగుతుంది. సబ్సిడీకి ఎంపిక అయిన లబ్ధి దారులు మాత్రమే వారి యొక్క ఎల్ పి జి గ్యాస్ బుక్ రేషన్ కార్డు ఆధార్ కార్డు జీరక్సు పత్రాలను తీసుకొని రావాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజిని), బర్ల లింగం, పహాడ్ పాషా, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

**-ఎస్ జీఎఫ్ క్రీడల బహుమతుల అందజేతలో ఎమ్మెల్యే**
**-లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**





బెజ్జంకి,సూర్యన్యూస్: విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుతూ ముందుకు సాగాలని మనకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు.గురువారం మండల కేంద్రంలో బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాలికల ఎస్ జీఎఫ్ క్రీడల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఆదర్శ విద్యాలయం,బేగంపేట,బెజ్జంకి ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు మేడల్స్, షీల్డులను బహుమతిగా అందజేశారు.అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మాణం పూర్తయిన మూత్రశాలల,బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు.మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,ఎంఈవో పావని, కాంగ్రెస్ నాయకులు,అయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**లిజీడబ్ల్యూసీ అధ్వర్యంలో సన్మానం..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఐ పాలసీ అమలుకు జీఓ జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ జీడబ్ల్యూసీ అధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను శాలువ కప్పి సన్మానించారు.జీడబ్ల్యూసీ జిల్లాధ్యక్షుడు బుర్ర తిరుపతి,కర్రావుల సంజీవ్,వడ్లూరి రామచంద్రం, చిలిముల కిష్టయ్య,కర్రావుల తిరుపతి,కొర్వి కొంరయ్య,గొడుగు తిరుపతి హాజరయ్యారు.

## పూజలందుకున్న గణనాథుడు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : మునిపల్లి మండల కేంద్రంలో కృషి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ వినాయకుని పూజ కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ పౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్ మునిపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, నాయకులు బుదేరా భాస్కర్, హైదలాపూర్ బక్కన్న, నాగరాజ్ గౌడ్ కృషి యువజన సంఘం సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై నీ సన్మానించిన బిఆర్ఎస్ మండల నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : రాయికోడ్ మండలానికి నూతనంగా ఎస్సై నారాయణ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నారాయణను కలిసి గురువారం నాడు కలిసి శాలువతో సన్మానించి స్వాగతం పలికారు మండల బీ అర్ ఎస్ నాయకులు సానుకూలంగా స్పందించినా ఎస్సై నారాయణ ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలములో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. తదనంతరం మండల బీ అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్, జంమ్గి శ్రీనివాస్ రెడ్డి యూత్ అధ్యక్షులు అంజి, జంబిగి యువ నాయకులు జంగి.రమేష్, ధర్మపూర్.హనుమంతు,సిరూరు అంజయ్య,తదితరులు. దిగంబర్. రైమ్ .మర్యాదపూర్వకంగా శాలువాతో పూలమాలతో ఎస్సై నారాయణను సన్మానించారు.

## శారీరక, మానసిక దృఢత్వం క్రీడాకారులకే సాధ్యం

**జిల్లా విద్యాధికారి రాధా కిషన్**





చేగుంట :మేజర్ న్యూస్ ::-క్రీడాకారులు క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం వారిలో పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ అన్నారు. శుక్రవారం చేగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్. జి. ఎఫ్ మండల స్థాయి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసే కార్యక్రమంలో పాల్గొని, గెలుపొందిన క్రీడాకారులకు చేగుంట పాఠశాల నోడల్ ఆఫీసర్ నీరజ, బహుమతులు అందజేసిన అయిత పరంజ్యోతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రకళ, గిరిజన స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమతి లతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డి.ఇ.ఓ రాధా కిషన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడల ఆడించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ప్రాధాన్యం సాధిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమ ఉంటే ప్రతి ఒక్కరూ సాధించలేనిది ఏమి లేదన్నారు. క్రీడాకారులకు ఉన్నత విద్యలో, ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటమి లకు సమాన ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. విద్య ,క్రీడలలో రాణిస్తే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఆరోగ్యవంతులే అదృష్టవంతులన్న పెద్దల నానుడి మనం నిజం చేయగలుగుతామని అన్నారు. ఓడిన క్రీడాకారులు మరోసారి గెలుపొందేందుకు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట పిడి శారద,వివిధ పాఠశాలల పీ.డీ లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనంలో అపశృతి యువకుని మృతి



చేగుంట :మేజర్ న్యూస్ : చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం దళిత వాడలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జోత్సవ కార్యక్రమంలో శుక్రవారం అపశృతి జరిగింది. యువకుడు చెరువులో మునిగిపోయి మృతి చెందాడు. చేగుంట పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మైసన్న గారి నవీన్ తమ వాడలో స్నేహితులతో కలిసి ఏర్పాటుచేసిన గణపతిని నిమజ్జనం కోసం చెరువు వద్దకు తీసుకెళ్లారు. గణపతిని నీటిలో నిమజ్జనం చేసిన తర్వాత, స్నానం చేస్తూ తిరిగి రావలసిన నవీన్ (24) మధ్యలోనే నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. సమాచారం తెలిసిన గ్రామస్తులు చెరువులో నుండి శవాన్ని బయటకు తీశారు. తండ్రి ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## మిషన్ భగీరథ బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి కార్మికుల డిమాండ్- అవస్థలు

**పడుతున్న పాంపాడ్ మిషన్ భగీరథ కార్మికులు**
**- రెండు సంవత్సరాలుగా ముప్పు తిప్పలు పెడుతున్న మిషన్ భగీరథ అధికారులు**

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని పాంపాడ్ గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా 3 నెలల 18 రోజుల బకాయి వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు పలుమార్లు భగీరథ అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ చెప్పు అరిగేలా తిరుగుతున్న బకాయి వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.సంగారెడ్డి జిల్లా భగీరథ ఎస్సి, డీఈ, ఇఈ చుట్టూ తిరిగిన బకాయి వేతనాలు జడలేదయే వేతనాలు ఎగ్గొట్టిన కాంట్రాక్టు కంట్రాక్టుతో కుమ్మకైన అధికారులు,మేము ఎటుపోవాలి మా జీవనాన్ని ఎలా సాగించాలి అంటూ మొర్రో అంటున్న కార్మికులు నిరాశతో ఉన్నాం అంటున్న భగీరథ కార్మికులు జీతాలు రాక కుటుంబాన్ని పోషించలేకపోతున్నమంట్టు కన్నీరు మున్నీరు అవుతున్న భగీరథ కార్మికులు మా బాధను అర్థం చేసుకుని బకాయి వేతనాలు ఇప్పించగలరని అధికారులకు,నాయకులకు చేతులెత్తి ముక్కుతున్నం అంటూ వెడుకుంట్టున్న కార్మికులు.




## 87 వేలకు లడ్డు కైవసం చేసుకున్న జీకే జ్ఞానేశ్వర్ గుప్త

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోని దుర్గమ్మ గుడి సన్నిధిలో భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద లడ్డు వేలంపాటలో 87 వేల కు నర్సాపూర్ పట్టణానికి చెందిన జీకే మొబైల్ జ్ఞానేశ్వర్ గుప్తా వేలం పాటలో కైవసం చేసుకున్నారు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు



# ఎఫ్ఎంఎస్ డెంటల్ హాస్పిటల్లో న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీ స్పెషాలిటీ ప్రారంభం

## - ముఖ నొప్పులకు సరికొత్త పరిష్కారం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఎఫ్ఎంఎస్ డెంటల్ హాస్పిటల్ (జూబ్లీహిల్స్)లో న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీ స్పెషాలిటీ సేవలను గురువారం ప్రారంభించారు. దీనిని ముఖ నొప్పులకు సరికొత్త పరిష్కారంగా చెప్పొచ్చు. ఆధునిక దంత వైద్యంలో పళ్లు పాడవడం తదితర సంప్రదాయ సమస్యలు, టెంపోరో మ్యాండిబులర్ జాయింట్ (టీఎంజే) రుగ్మతలలో క్లిష్టమైన పరిస్థితులను పరిష్కరించడానికి అభివృద్ధి చెందింది. దీనిలో ఒక ప్రత్యేక రంగం న్యూరోమస్క్యులర్ డెంటిస్ట్రీ. పళ్ళు, దవడలు, కండరాలు, నరాల మధ్య ఉన్న సంబంధాలను పరిశీలిస్తుంది. న్యూరోమస్క్యులర్ డెంటిస్ట్రీ ప్రధానంగా దవడ, పళ్ళను సరిగా ఉంచడం, సరైన బైటు, ఒత్తిడిని నిర్ధారించడంపై దృష్టి సారిస్తుంది. టెంపోరో మ్యాండిబులర్ జాయింట్ రుగ్మతలతో బాధపడుతున్న చాలా మంది నోటిని మూసేటప్పుడు అసహజమైన దవడ కదలికలు అనుభవిస్తారు. ఇది స్థిరమైన బైటు కోసం ప్రయత్నం చేస్తుంది. ఇది కండరాలపై ఒత్తిడి, నొప్పిని కలిగిస్తుంది. ఈ సందర్భంగా ఎఫ్ఎంఎస్ డెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీ అనేది దంతవైద్యంలో ఒక కొత్త రంగం అన్నారు. ఈ రంగంలో మా అంకితభావం ఎనలేనిదన్నారు. మా దగ్గర అత్యంత అనుభవజ్ఞులైన బృందం కలదన్నారు. వీరంతా అంతర్జాతీయంగా శిక్షణ పొందిన వారన్నారు. అనేక సంవత్సరాలుగా విస్తృతమైన అనుభవాన్ని సాధించారన్నారు. ఇది టెంపోరో మాండిబ్యులర్ జాయింట్ (టీఎంజే) రుగ్మతలు, ఒరోఫేషియల్ నొప్పికి చికిత్స చేయడంలో ముందంజలో ఉంచిందన్నారు. నిబద్ధత, నైపుణ్యంతో ఇప్పటికే వందలాది మంది రోగులకు ప్రయోజనం చేకూర్చిందన్నారు. అత్యాధునిక సాంకేతికత, విస్తృతమైన వైద్య పరిజ్ఞానంతో దంత వైద్యంలో ముఖ్యమైన నాడీ కండరాల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుందని తెలిపారు.

న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీలో టెంపోరో మాండిబ్యులర్ జాయింట్ రుగ్మతలు, దవడ కదలిక సమస్యలు మాత్రమే కాకుండా న్యూరోపతిక్, న్యూరోవాస్కులర్ నొప్పి, తలనొప్పి, నిద్ర వంటి ఒరోఫేషియల్ నొప్పి రుగ్మతలు కూడా ఉంటాయన్నారు. ఓఎఫ్పీ లక్షణాలు తలనొప్పి, మెడ నొప్పి, చెవి నొప్పి, దంత అసౌకర్యం, ముఖం మంట, దవడ నొప్పిని కలిగి ఉంటుందన్నారు. టిన్నిటస్ (చెవులలో రింగింగ్), మైకం, కండరాల సమన్వయం లేదా అసాధారణమైన దురద, తల, మెడలో జలదరింపు వంటి వైవిధ్య లక్షణాలు ఉండవచ్చున్నారు. స్లీప్ అప్నియా అనేది ఒక వ్యక్తి నిద్రలో కనీసం 10 సెకన్ల పాటు శ్వాసను పదేపదే ఆపివేయడం అన్నారు. దీని వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతుందని, ఊపిరి పీల్చుకోవడంతో కొద్దిసేపటిలో మేల్కొంటారన్నారు. ఇది రాత్రంతా జరుగుతుందన్నారు. ఎఫ్ఎంఎస్ డెంటల్ నిపుణులు రోగి నిద్ర సమస్యలను ప్రశ్నాపత్రాలు, సమగ్ర పరిశీలన ద్వారా అంచనా వేస్తారన్నారు. రాత్రి పూట నిద్ర అధ్యయనాన్ని (పాలిసోమ్నోగ్రఫీ) సిఫారసు చేయవచ్చున్నారు. స్లీప్ అప్నియా కోసం చికిత్స ఎంపికలు తీవ్రత, రోగి ప్రాధాన్యత ఆధారంగా మారుతూ ఉంటాయని చెప్పారు. స్పోర్ట్స్ డెంటిస్ట్రీ అనేది అథ్లెట్లలో ఒరోఫేషియల్ గాయాలను నివారించడం, నిర్వహించడంతో పాటు నోటి ఆరోగ్యం, అక్లూసల్ స్ప్లింట్ అప్లికేషన్‌లను పరిష్కరించడంపై దృష్టి సారించిన కొత్త ప్రత్యేకత అన్నారు. డెంటల్ పవర్ స్ప్లింట్, న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీపై ఆధారపడిన ఆర్థోపెడిక్ దవడ, దవడ అమరికను మెరుగుపరచడం ద్వారా అథ్లెట్లకు సహాయపడుతుందన్నారు. ఈ అనుకూల అమరిక ఎగువ శరీర బలాన్ని పెంచుతుందని చెప్పారు. గాయాలను తగ్గిస్తుందన్నారు. ఎఫ్ఎంఎస్ డెంటల్‌లో ముఖం న్యూరోమస్కులర్ డిజార్డర్‌లను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి అధునాతన సాంకేతికత పద్ధతులు ఉపయోగించబడతాయని తెలిపారు. ఈఎంజీ సెన్సార్లు, దవడ ట్రాకర్, బయోజేవీఏ (జాయింట్ వైబ్రేషనల్ అనాలిసిస్), అల్ట్రా లో-ఫ్రీక్వెన్సీ టెన్స్ యూనిట్, అల్ట్రాసౌండ్ థెరపీ, తక్కువ స్థాయి లేజర్ థెరపీ నాడీ కండరాల రుగ్మతలను గుర్తించడానికి, చికిత్స చేయడానికి ఉపయోగిస్తారన్నారు. టీ-స్కాన్ సిస్టమ్ వివరణాత్మక డైనమిక్ అక్లూసల్ కొలతలను అందిస్తుందన్నారు. స్లీప్ అప్నియా కోసం వివిధ ప్రత్యేక ఉపకరణాలను తయారు చేయడంతో పాటు, ఎఫ్ఎంఎస్ డెంటల్ స్లీప్ అప్నియా చికిత్సలో నైట్‌లేస్ ప్రోటోకాల్ కోసం ఫొటోనా ఎస్పీ డైనమిస్‌ను ఉపయోగిస్తుందని తెలిపారు.

### వేలం పాటలో దక్కించుకున్న గణపతి లడ్డును
### టి.పి.సి.సి నూతన అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కి అందించిన నారీకేల నరేష్



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఇటీవల ఖైరతాబాద్ డివిజన్ పరిధిలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల ముగింపు అనంతరం భక్తులకు స్వామి వారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డు ను వేలం పాట నిర్వహించారు. సదరు వేలం పాటలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారీ కేల నరేష్ ఆ లడ్డును అత్యదిక ధరకు లడ్డును పోటీలో దక్కించుకున్నాడు. అనంతరం వినాయకుడి లడ్డు వేలంపాటలో స్వాధీనం చేసుకున్న సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్ నారికేళ నరేష్ కుమార్ ఇటీవల టి.పి.సి.సి అధ్యక్షుడు గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కు బహుకరించారు. మంత్రి సీతక్క , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రోహిణ్ రెడ్డి , ఇతర పార్టీ నాయకుల తో కలిసి లడ్డును నరేష్ కుమార్ మహేష్ గౌడ్ కి అందజేశారు.పార్టీ ఉన్నతికి కృషి చేసేందుకు శుభం కలగాలని కోరుకుంటున్నట్లు.నరేష్ కుమార్ తెలిపారు . కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దత్త నగర్ బస్తీ దవాఖానాను ఆకస్మికంగా సందర్శించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విష జ్వరాలతో ప్రజలు గజగజ వణుకుతున్న నేపథ్యంలో, దత్త నగర్ బస్తీ దవాఖానాను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆరా తీసి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి అందుతున్న మందులు ,రక్త పరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఓపీలో నమోదవుతున్న రోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, ఇతర సిబ్బంది సమయపాలనను పరిశీలించారు. విష జ్వరాల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, వైద్యులు రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోగులు బలమైన ఆహారాన్ని తీసుకుంటూ, పరిశుభ్రతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బస్తీ దవాఖానాలను మరింతగా పటిష్టత పరిచేందుకు కట్టుబడి ఉన్నదని చెప్పారు. ప్రజలు ఈ దవాఖానాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గీతమ్‌లో నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికతపై వెబినార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికత: ఒత్తిడిని అధిగమించే రహస్య ఆయుధం' అనే అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. పంజాబ్ కు చెందిన ఎనర్జీ వెల్ నెస్ పర్పస్ కోచ్ లిప్పీ భల్లా, డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాకిలు ఈ వెబినార్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఒత్తిడిని అధిగమించడం, మానవులు, వ్యవహార సరళిపై నాడీ వ్యవస్థ ప్రభావాలపై వారు మార్గనిర్దేశనం చేశారు. నాడీ వ్యవస్థ చిక్కులను లోతుగా పరిశోధించడం, ఒత్తిడి ప్రతిస్పందనలు, పునరుద్ధరణ ప్రక్రియలు. రెండింటినీ ఎలా నియంత్రిస్తుందో పరిశీలించడం లక్ష్యంగా ఈ వెబినార్ సాగింది. ఇందులో పాల్గొన్నవారు నాడీ వ్యవస్థ రెండు ప్రధాన విభాగాల గురించి తెలుసుకున్నారు. మెదడు, వెన్నుపాముతో కూడిన కేంద్రీయ నాడీ వ్యవస్థ (సీఎన్ఎస్), దాని నుంచి సూచనలను అమలుచేసే, అసంకల్పిత శారీరక విధులను నియంత్రించే పరిధీయ నాడీ వ్యవస్థ (పీఎస్ఎస్) అయిన హృదయ స్పందన రేటు, జీర్ణక్రియ వంటి వాటిని గురించి తెలుసుకున్నారు. సానుభూతి నాడీ వ్యవస్థ (ఎస్ఎన్ఎస్), పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ (పీఎన్ఎఎస్) పాత్రలను లిప్పీ భల్లా నొక్కి చెబుతూ, ఎస్ఎన్ఎస్ 'పోరాడు లేదా పారిపో' ప్రతిస్పందనను ప్రేరేపిస్తుందని, పీఎన్ఎస్ కోలుకోవడం, సమతుల్యాన్ని ప్రోత్సహిస్తూ 'విశ్రాంతి, జీర్ణం'ను సులభతరం చేస్తుందన్నారు. భావోద్వేగాలు, ఆహారం, ఆలోచనలు,భావాలు నాడీ వ్యవస్థను ఎలా క్లిష్టంగా ప్రభావితం చేస్తాయనే దానిపై లిప్పీ మరింత విశదీకరిస్తూ, 'మీ మనస్సు భావోద్వేగాలను సృష్టించడమే గాక శరీరం ఒత్తిడిని ఎలా నియంత్రిస్తుంది అనే విషయంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.శ్వాస ప్రాముఖ్యత లిప్పీ వివరిస్తూ, దానిని భౌతిక శరీరాన్ని మాత్రమే కాకుండా మనస్సు, ఆత్మను కూడా నిలబెట్టే ప్రాణాధార శక్తిగా వర్ణించారు. మన శ్వాసను



జాగ్రత్తగా చూసుకోవడం బాహ్య ఉద్దీపన లకు మన నాడీ వ్యవస్థ యొక్క ప్రతిచర్యలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని ఆమె నొక్కి చెప్పారు. ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడం: కోసం ధ్యాన మనస్తత్వం, సానుకూల దృక్పథం, విశ్రాంతి పద్ధతులను నేర్చుకోవాలని ఆమె సలహా ఇచ్చారు. ఒత్తిడిని తగ్గించడం ద్వారా మనం మరింత ప్రశాంతంగా జీవించగలమంటూ వె బినార్ ను లిప్పీ భల్లా ముగించారు.గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించగా, కార్యక్రమ సమన్వ యకర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు. మధ్య మధ్యలో విద్యార్థులను ప్రశ్నిస్తూ, వారంతా ఈ వె బినార్ లో ఉత్సాహంగా పాల్గొనేలా లిప్పీ భల్లా, డాక్టర్ నరేష్ కుమార్లు ప్రోత్సహించారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి : వైస్ చైర్మన్ పద్మారావు



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలని వైస్ చైర్మన్ పద్మారావు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రోడ్లను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్ల కార్డులను ప్రదర్శించారు.అనంతరం వార్డులోని ఉన్న బస్తీ దవాఖానను సందర్శించి స్వచ్ఛతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, సీనియర్ నాయ కులు జక్కుల శ్రీని వాస్ యాదవ్, కుంటి నాగరాజు, ఈ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఈశ్వర్ ముదిరాజ్, మధు, నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేజిఆర్ కన్వెన్షన్‌లో కోలన్ గోపాల్ రెడ్డి మాతృమూర్తి కోలన్ కాంతమ్మ దశదిన కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మాతృమూర్తి కోలన్ కాంతమ్మ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో గురువారం ప్రగతి నగర్ లోని కే.జి.ఆర్. కన్వెన్షన్ లో దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, కోలన్ కాంతమ్మ చిత్రపటానికి పులమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సుజాత, గాజులరామారం 125 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, నాయకులు స్వామి, పాల్గొన్నారు.

# చెడును విడనాడి మనిషి సన్మార్గంలో నడవాలి

- మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యం,
- ప్రత్యేక ప్రార్థనలు, బోధనలతో ర్యాలీ, దర్గాల వద్ద జెండావిష్కరణ,
- ఘనంగా మిలాద్ ఉన్ నభీ వేడుకలు,







రామాయంపేట మేజర్ న్యూస్: చెడుని విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యమని ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని మహమ్మద్ అజ్గర్, మహమ్మద్ గౌస్ అన్నారు. ఆఖరి దైవదూత అయిన మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని, మండల వ్యాప్తంగా మసీదులు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా మండల కేంద్రంలోని ఏదుల్లా హుస్సేన్ దర్గా నుండి గంధంతో ర్యాలీగా బయలుదేరి మైభుసుభాణి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థన చేసి మిలాద్ ఉన్ నభీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుటి వారి పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి సదా అనుసరణీయమన్నారు. ఆయన ప్రపంచ శాంతికి ప్రతికా ఆనీ ప్రవక్త సౌదీ అరేబియాలోని మక్కాలో పుట్టినప్పుడు అక్కడి మహిళలను హీనంగా చూసేవారని ప్రపంచంలో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారి అభ్యున్నతికి నిలిచారని తెలిపారు. అలాగే తల్లి యొక్క పాదములు కింద స్వర్గం ఉన్నదని ప్రజలకు ఉపదేశించి వారిని సన్మార్గంలో నడిపారని గుర్తు చేశారు. అనంతరం ఆఖరి దైవదూత ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్ధకం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరై సహకరించిన ముస్లిం సోదరులకు, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాదుల్, అబ్దుల్ పాషా ఫెరోజ్ షబ్బీర్ షానవాజ్ సులేమాన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కూసంత దూరంలో దొంగతనం




కొల్చారం మేజర్ న్యూస్. : మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని మెదక్ టూ హైద్రాబాద్ రోడ్ లో గల బస్ స్టాప్ ఆవరణంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లో దొంగల బీభత్సం చేశారు దుర్గ భవానిమెడికల్ షాప్ .శ్రీ వెంకటేశ్వర కమ్యూనికేషన్ మీసేవ కేంద్రాల్లో దొంగలు షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు వీరు డబ్బుల కోసమే దొంగతనం చేసినట్టు తెలుస్తుంది మెడికల్ షాప్ లో రోజు గిరాకీ తో వచ్చిన డబ్బులు యజమాని ఇంటికి తీసుకెళ్లాడు కౌంటర్లో 3 00 రూపాయలు మాత్రమే ఉంచి వెళ్లడం మంచిదైంది దొంగలు ఈ 300 రూపాలతో వెళ్లిపోయి పక్కనే ఉన్న మీసేవ షట్టర్ తాళాలు పగలగొట్టి కౌంటర్లో ఉన్న 11600 రూపాయలతో పరారయ్యారు పోలీస్ స్టేషన్ అతి దగ్గరలో ఉన్న పోలీసులు మాత్రం గమనించకపోవడం పెట్రోలింగ్ లో లోపాలు వల్ల ఈ దొంగతనం జరిగిందన్న విశ్వాసంతో మిగతా షాపింగ్ వాళ్లు వా పోయారు దొంగల పట్ల కొల్చారం పోలీసులు తగు చర్యలు తీసుకొని మెడికల్ షాప్ మీసేవ కేంద్రాల యజమానులు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో రిపోర్టు ఇవ్వడం జరిగింది

# అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా.. ఈ నెల 21వ తేదీ వరకు గ్రామ పంచాయితి కార్యదర్శులకు తెలపాలని కోరారు. తుది జాబితా ఈ నెల 28న ప్రచూరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూపరిండెంట్ శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి, నాయకులు బసన్న గారి బాలకిషన్, తలారి సాయిలు, బీజేపీ నాయకులు కంచరి బ్రహ్మం, కాల రాములు, బీఆర్ఎస్ నాయకులు రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులపై కేంద్ర బృందం పరిశీలన పలు గ్రామాలలో ఈజీఎన్ పనుల తనిఖీ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఉపాధిహామీ పథకంలో మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన పనులను కేంద్ర బృందం గురువారం పరిశీలించింది. సీనియర్ ఆడిటర్ మాలకొండయ్య అధ్వర్యంలో ఆరేపల్లి, ముసాపేట గ్రామాలలో గత 2019-24 వరకు జరిగిన ఉపాధిహామీ పనులు, సీసీ రోడ్లు పలు అభివృద్ధి పనులను జనరల్ ఆడిటింగ్ బృందం సభ్యులు క్షున్నంగా పరిశీలించారు. గ్రామాల వారిగా నివేదికలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆడిటర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా. ఆడిటింగ్ సిబ్బంది శ్రీనివాస్, వంశీక్రిష్ణ, ముజీద్ అన్సారీ అలీ, ఎపిఓ నవాజుద్దిన్, టిఎలు. ఆయా గ్రామాల గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



రామచంద్రపురం మేజర్ : అసేంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ ఎలాంటి షరతు లేకుండా వేంటనే అమలుచేసి, వేంటనె రైతుల ఖాతల్లో వేయలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా పటాన్చెరు నియోజకవర్గం నుండి బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి బయలుదేరుతుండగా హౌస్ అరెస్టు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శశికాంత్ రెడ్డి మరియు పోలీస్ బృందం.

# దొంగిలించి డబ్బులు డ్రా చేసుకున్న నేరస్తుడు అరెస్ట్

**– 28 డెబిట్ కార్డులు, 45వేల నగదు,సెల్ ఫోన్ల స్వాదీనం,**



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ఎస్బిఐ ఏటిఎం కౌంటర్ వద్ద ఈనెల 8,11వ తేదీలలో ఇస్లాంపూర్, దాతర్ పల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి ఏటిఎం కార్డులను కొట్టేసి ఇద్దరి ఖాతాలో నుంచి 54,600రూపాయలను దొంగిలించిన కేసులో హర్యానా రాష్ట్రంలోని మాలుక గ్రామానికి చెందిన జేసీబీ డ్రైవర్ షాహెద్ (44)అనే నేరస్తున్ని గురువారం అరెస్ట్ చేసినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.అతని వద్ద నుంచి వివిధ బ్యాంకులకు చెందిన 28 డెబిట్ కార్డులు,45వేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. షకీల్ అనే మరో నేరస్తుడు పరారీలో ఉన్నట్లు చెప్పారు .ఇక్కడ ఇద్దరు వ్యక్తుల దగ్గర నుంచి ఏటిఎం కార్డులను తీసుకొని డబ్బులు డ్రాచేసుకొని పారిపోయిన దుండగులు శామీర్ పేట లో కూడా ఒక వ్యక్తి నుంచి ఇలాగే ఏటిఎం కార్డును తీసుకొని డబ్బులు డ్రా చేసిస్తామని చెప్పి అతని ఖాతాలో నుంచి కూడా పదివేల రూపాయలను డ్రా చేసుకున్నట్లు ఎస్. ఐ శివానందం తెలిపారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్**

పటాన్ చెరు మేజర్ న్యూస్ బీ పటాన్ చెరు పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్య సంవత్సరానికి బీబీఏ -1, హిస్టరీ -1 అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు బి బి ఏ, ఎంబీఏ మరియు హిస్టరీ కి సంబంధిత సబ్జెక్టులో పీజీ డిగ్రీ కలిగి 55 శాతం, మరియు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలని, నెట్ సెట్ పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈనెల 21 తేదీన ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత పత్రాలతో కళాశాలలో నేరుగా హాజరై ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సూచించారు .